


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

16 మార్చి ,2025 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### రాష్ట్రంలో నిర్బంధ పాలన

# సాగుతోంది



**సూర్యాపేట నవభూమి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధ పాలన కొనసాగిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీషరెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ విగ్రహం వద్ద దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నాడనే కారణంతో కక్షపూరితంగా ఎమ్మెల్యే జగదీషరెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు గండూరి ప్రకాష్, నిమ్మల శ్రీనివాసగౌడ్, పుట్ట కిషోర్, జీడి భిక్షం, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులుగౌడ్, తాహెర్‌పాషా, ఆకుల లవకుశ పాల్గొన్నారు.తుంగతుర్తి: తుంగతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య స్పీకర్ నిర్ణయాన్ని ఖండించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గుండగాని దుర్గయ్య, గాజుల యాదగిరి, గోపగాని శ్రీను, నరేష్, విరోజి, కొండగడుపుల వెంకటేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.అర్వపల్లి : ఎమ్మెల్యే జగదీషరెడ్డిను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. గురువారం అర్వపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉందన్నారు. హక్కులను కాలరాయడం కాంగ్రెసకే చెల్లిందన్నారు. సమావేశంలో నాయకులు నరేష్, వెంకన్న, లింగయ్య పాల్గొన్నారు.హుజూర్‌నగర్ : జగదీషరెడ్డిని సస్పెండ్ చేసిన ప్రభుత్వ నిర్ణయం ఏకపక్షమని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గోపాలపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీకూరి రాజారావు, సుందరయ్య, ఉపేందర్, షేక్ హుస్సేన్, సైదులు, ఏడుకొండలు, మట్టపల్లి పాల్గొన్నారు.నాగారం: జగదీషరెడ్డి సస్పెన్షనను నిరసిస్తూ మండలకేంద్రంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని అంబయ్యగౌడ్, నాయకులు బాలమల్లు, మల్లేష్, ఈరెటి అంజయ్య, సోమయ్య, సోమిరెడ్డి, వెంకన్న, మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

### కమనీయం లక్ష్మీనారాయణ

# స్వామి కళ్యాణం



2

### ఆస్తిపన్ను వడ్డీలో 90 శాతం

# వడ్డీ రాయితీ ఇవ్వాలి



సీపీఎం డిమాండ్

**మిర్యాలగూడ మార్చి 15:-** మున్సిపల్ ఆస్తిపన్నులో వడ్డీ మాఫీ ఇవ్వాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మార్చి నెలలో ఆస్తిపన్ను వసూలను వేగవంతం చేస్తుందని ఆ సమయంలో వడ్డీ రాయితీ ఇస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు కల్పిస్తుందని చెప్పారు ప్రస్తుతం జిహెచ్ఎంసి లో వడ్డీ పై 90 శాతం మాఫీ ఇచ్చారని రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో వడ్డీ మాఫీ ఇవ్వడం లేదని చెప్పారు. ఆస్తి పన్ను వసూలు కోసం మున్సిపల్ అధికారులు బలవంతం చేస్తున్నారని దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి పన్ను వడ్డీలో 90 శాతం రాయితీ ఇచ్చినట్లయితే ఎక్కువ మంది ప్రజలు ఆస్తి పన్ను చెల్లింపుకు ముందుకు వస్తారని తెలిపారు గతంలో వడ్డీ రాయితీ ఇవ్వడం వలననే పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను వసూలు అయిందని గుర్తు చేశారు ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున దీనిపై చర్చించి రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, ఆర్.పరశురాములు, తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీ నారాయణ, బాషా పాల్గొన్నారు.

# వైభవంగా సుదర్శన హోమం



2

## అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణ మహెూత్సవం









**కోదాడ మార్చి15(నవభూమి ప్రతినిధి)** కోదాడ మండలం తొగర్రాయి గ్రామం లోని ప్రముఖ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహెూత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారిని పెళ్లి కుమారుడిగా గరుడ వాహనం పైన ముస్తాబు చేసి, అమ్మవార్లను పెళ్లి కూతురులుగా అలంకరించి పల్లకిలో వేంచింపచేసి దివిటీ ఉత్సవం, ఎదురుకోలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు స్వామి వైభవాన్ని అమ్మవార్ల ,విశేషాలు ప్రవచనం ద్వారా వివరించారు.ఆ తరువాత కళ్యాణ మండపానికి చేరుకున్న స్వామి వారు అమ్మవార్లకు తిరుకళ్యాణ మహెూత్సవం జరిపారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పట్టువస్త్రాలు సమర్పణ, జీలకర్ర బెల్లం, ఆభరణాల సమర్పణ, మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను వేద మంత్రాలతో వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య, రాజన్ ఆచార్య, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్య, గ్రామ పురోహితులు రాకేష్ శర్మ, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కనుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, యాదా రమేష్, శ్రీనివాసరావు, అచ్యుతారాం, దేవరశెట్టి నారాయణరావు, దేవాలయ కమిటీ సభ్యులు సింగరయ్య, ఏడుకొండలు, ఉపేందర్, గోపిరెడ్డి, యర్రయ్య, పల్లె బాబు, హరిహర భజన మండలి కార్యకర్తలు దొంగల అనిత, నాగమణి, లింగేశ్వరి, లక్ష్మి, రాంబాయి, అరుణ కోదాడ పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమనీయం లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

◆ కళ్యాణ్ నిర్వహిస్తున్న వేద పండితులు ◆ ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ధర్మకర్తల మండలి







**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కల్యాణం కనుల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ ని పురస్కరించుకొని ఉత్సామూర్తులను పట్ట వస్త్రాలను ధరింపజేసి అనంతరం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం నుండి ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించారు. పూలతో వేసిన పందిరిలో స్వామివారి కల్యాణాన్ని వేద బ్రాహ్మణ మంత్రోచ్ఛారణ మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,ఆలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్, ధర్మకర్తలు మోటే మహేష్ ,చేరాల సుధీర్ , వేషాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గునిగంటి సుభాష్, పెద్దల ముత్యాలు, సైదా గాని రాములు , పోనమోని కావ్య ,వంగూరి బాలకృష్ణ, పవని ముత్యాలు, కుసుమ వెంకటేష్ గోషేక శివకుమార్, జింకల కుమార్, మోశం శీను, చెరుకు శ్రీకాంత్ ,బోడ సత్యనారాయణ, చీరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి ,చేరాల మహేందర్, శెట్టి మణికుమార్, జింకల శ్రీకాంత్, ఆలయ అర్చకులు మరిగంటి గిరిదాచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సుదర్శన హెూమం

◆ సుదర్శన హెూమంలో పాల్గొన్న భక్తులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి మార్చి 15** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సుదర్శన హెూమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన, ప్రాబోధికహెూమం, బలిహరణం నివేదన హారతి కార్యక్రమాలతో పాటు సుదర్శన హెూమ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద బ్రాహ్మణ మంత్రం చరణ మధ్య సామూహిక సుదర్శన హెూమ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం సాయంత్రం వేళ ఆలయ ప్రాంగణంలో తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కోనేరుని ఏర్పాటు చేసి అందులో స్వామివారి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించిన తెప్పోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ రావుల మోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ఆలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్, ధర్మకర్తలు మోటే మహేష్ ,చేరాల సుధీర్ , వేషాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గునిగంటి సుభాష్, పెద్దల ముత్యాలు, సైదా గాని రాములు , పోనమోని కావ్య ,వంగూరి బాలకృష్ణ, పవని ముత్యాలు, కుసుమ వెంకటేష్ గోషేక శివకుమార్, జింకల కుమార్, మోశం శీను, చెరుకు శ్రీకాంత్ ,బోడ సత్యనారాయణ, చీరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి ,చేరాల మహేందర్, శెట్టి మణికుమార్, జింకల శ్రీకాంత్, ఆలయ అర్చకులు మరిగంటి గిరిదాచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వైటిపిఎస్‌లో ఇళ్లు కోల్పోయిన ఉద్యోగాలు

## డిప్యూటీ సీఎం భట్టి హామీ,ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 15:**-మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపురతండా, మోదుగులకుంట గ్రామాలలోని ఆర్ అండ్ ఆర్ బాధితులను ఉద్యోగాలలో త్వరలో భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కహామీ ఇచ్చారని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. బాధితుల సమస్యల గురించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ బాధితులను తీసుకొని హైదరాబాద్ ప్రజాభవన్ లో శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైటిపిఎస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సుల్తానియా ను కలిసి సమస్యలు విన్నవించారు. వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఉద్యోగా నియామకాల తేదీని ఖరారు చేసి ప్రతీ ఒక్క బాధితుడికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.





## ఆస్తిపన్ను చెల్లించని వారి మొండి బకాయిదారులపై కఠిన చర్యలు

### సబ్ కలెక్టర్ అమిత్




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 14:-** ఆస్తిపన్ను చెల్లించని వారిపై విద్యుత్, నీటిసరఫరా నిలిపి వేయడం చట్టపర చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఒక ప్రకటనలో హేచ్చరించారు. మొండి బకాయి దారుల ఆస్తులు కూడ జప్తు చేస్తామని ఆయన అన్నారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో సుమారు 100 మంది ఆస్తి పన్ను మొండి బకాయి దారులు రెడ్ జోన్ లో ఉన్నారని వారు తక్షణమే. చెల్లించకుంటే కఠిన చర్యలు జప్తులు, నల్లా కనెక్షన్ కట్, విద్యుత్ సరఫరా కట్ తప్పదని ఆయన అన్నారు. ఎవరికీ ఎలాంటి మినహాయింపులు, సిఫార్సులు అంగీకరించకుండా పన్నుల వసూలు ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని కమీషనర్ ను ఆదేశించారు. ఎలాంటి కాలయాపన చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 15:-.** మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం వేములపల్లి మండలం అమనగల్లు ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో మిర్యాలగూడ



శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించి క్రీడాకారులతో కలసి కబడ్డీ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యమాల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, భక్తులతో కలసి డాన్స్ చేయడం జరిగింది. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ చేసుకున్న వెంటనే ధృవీకరణ పత్రాలు

### మునిసిపల్ కమీషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 15:-**మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో లే ఔట్ క్రమబద్ధికరణ పథకం(ఎల్ఆర్ఎస్) కింద వెను వెంటనే ధ్రువీకారణ పత్రాలు అందిస్తున్నామని స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శనివారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుడు 25శాతం రాయితీ పొందుతూ క్రమబద్ధికరించిన అనంతరం %శ్రీ%ధ్రువీకరణ పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 31లోగా ఎల్ఆర్ఎస్ రాయితీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆస్తిపన్ను బకాయిదారులపై కొరడా ఝుళిపిస్తున్న మునిసిపల్ అధికారులు

### 15 షాపులు, రిలయన్స్ పెట్రోల్ బంకు సీలు








**మిర్యాలగూడ నవభూమి, మార్చి 15:-** ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై మునిసిపల్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. మొండి బకాయిదారులైన రిలయన్స్ పెట్రోల్ బంకు, దుకాణాలను శనివారం మునిసిపల్ అధికారులు, సిబ్బంది సీలు వేశారు. హనుమాన్ పేటలోని రిలయన్స్ పెట్రోల్ బంకు యాజమాన్యం రూ. 1.10,5000లు బకాయి ఉన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ రెడ్ జోన్ లో 100 దుకాణ, పెట్రోల్ బంకు యజమానులకు రెడ్ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం సీలు వేసిన ఎస్బిఐ కాంప్లెక్స్ లోని 15 షాపులు, బంకుల యజమానులు ఈ నెల 31లోగా రూ.13,23,550లు బకాయిలు ఉండగా కఠిన చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. సోమవారం లోగా 100 షాపుల యజమానులు ఆస్తిపన్ను చెల్లించకుండా ఉంటే సీలు వేస్తామని ఆయన అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 3 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, ఆటో స్వాధీనం చేసుకున్న పోలీసులు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 15:-** మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ఆటో నెంబర్ ఎపి 27 టివై 2316 అను నెంబర్ గల ఆటోలో అక్రమంగా సుమారు 3 %శ్రీ%క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిసస్తుండగా ఆటోని పట్టుకుని ఆటో డ్రైవర్ ను విచారించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిడుగురాళ్లకు చెందిన వాడినని తెలిపి తాను వాటర్ ట్యాంక్ తండా చుట్టుపక్కల వివిధ గ్రామాలలో తెల్ల రేషన్ %శ్రీ%కార్డుదారుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు గాను తన ఆటోలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకు న్నారని ఒప్పుకున్నాడు. అనంతరం పిడిఎస్ బియ్యం ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.



## పోలీసుల అదుపులోకి ఐదుగురు పేకాట రాయుళ్లు

### రూ.3,500, 4సెల్ ఫోన్లు స్వాధీనం

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 15:-** మిర్యాలగూడ మండలం జంకు తండా శివారులోని ఇండస్ట్రియల్ స్టేట్ ఏరియా ఖాళీ ప్రదేశంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారంతో శనివారం పోలీసులు వెళ్లి ఐదుగురిని అదుపులోకి తీసుకుని నగదు 4సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వచ్చిన సమాచారంపై వెళ్లి చూడగా అక్కడ ఐదుగురు వ్యక్తులు డబ్బులు పెట్టుకుని అందర్ బాహర్ పేకాట ఆడుతుండగా పట్టుకుని వారు ఆటలో పెట్టుకున్న నగదు 3,500 రూపాయలు, నాలుగు సెల్ ఫోన్లు, 52 ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

## నేడు డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నోబెల్ వరల్డ్ రికార్డ్స్, వేగవంత చెస్ చెక్ మెట్ సోల్వర్

### ప్రారంభించనున్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి

### అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 15:-**నల్గొండ జిల్లా మిర్యాలగూడ డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నోబెల్ వరల్డ్ రికార్డ్స్ వేగవంతమైన చెస్ చెక్ మెట్ సోల్వర్ అధికారిక నిర్వాహణ కార్యక్రమం ఈనెల 16న ఉదయం 11:40 నిమిషాలకు మిర్యాలగూడ మండలం ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ అధ్యక్షతన జరుగుతుందని చెస్ అకాడమీ నిర్వాహకులు పేర్కొన్నారు. నోబెల్ చెస్ వరల్డ్ రికార్డ్ చారిత్రాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు. మాస్టర్ గుండా కార్తికేయ కేవలం 10 నిమిషాలలో 180 చెక్ మెట్ పజిల్ లను పెట్టడం ద్వారా నోబెల్ వరల్డ్ రికార్డును సాధించేందుకు ప్రయత్నించనున్నారు. ఈ అసాధారణ విజయాన్ని అందుకోవడానికి చదరంగం చరిత్రలో భాగస్వామ్యం కావడానికి చెస్ క్రీడాకారులకు అభిమానులకు డైమండ్ చెస్ అకాడమీ నిర్వహించ నున్నది. మాస్టర్ గుండా కార్తికేయ నోబెల్ వరల్డ్ రికార్డ్ సాధించాలని మిర్యాలగూడ క్రీడాకారుల తరపున ఆశీర్వదించాలని క్రీడా అభిమానులు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, నేత్రనిధి వ్యవస్థాపకులు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు క్రీడాకారులు హాజరుకానున్నారు.

## గంటసేపు క్యాబిన్‌లో విలవిల

**హుజూర్‌నగర్ , నవభూమి,** లారీని వెనక నుంచి టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో టిప్పర్ డ్రైవర్ క్యాబినలో చిక్కుకుని విలవిల్లాడాడు. గంటసేపు ఆయన రోదనలు అందరినీ కదిలించాయి. కాగా డ్రైవర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం కొండాపురం శివారులోని గుట్ట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ హుజూర్‌నగర్‌లోని హరికృష్ణ ఆసుపత్రి సెంటర్‌లో ముందుగా వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో టిప్పర్ డ్రైవర్ కొండా వర్మ తీవ్రంగా గాయపడి క్యాబిన్‌లో చిక్కుకుపోయాడు. కాపాడాలని రోదిస్తూ కేకలు వేశాడు. గమనించిన స్థానికులు అందుబాటులో ఉన్న క్రేన్ సహాయంతో డ్రైవర్‌ను క్యాబిన్ నుంచి బయటకుతీశారు. ఇందుకోసం సుమారు గంటపాటు శ్రమించారు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానిక ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కాగా సంఘటనకు సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదని ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.